ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

జాతీయ వార్తలు

తేదీ 02-09-2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రైతుల జీవితాలను మెరుగుపరచడానికి , వారి ఆదాయాన్ని పెంచడానికి మొత్తం 13 వేల 966 కోట్ల రూపాయలతో చేపట్టే ఏడు పథకాలకు మంత్రివర్గం ఈరోజు ఆమోదం తెలిపింది.

2. బీజేపీ సీనియర్ నేత , ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

3. భారీ వర్షాలు, వరదల్లో మృతి చెందిన ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల వరకు, పాడి పశువు నష్టానికి 50 వేల రూపాయల వరకు నష్ట పరిహారాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

4. పారిస్ పారాలింపిక్స్ 2024లో ఐదవ రోజైన ఈరోజు భారత్ మరో రెండు పతకాలు లభించాయి.

**REV CABINET**

రైతుల జీవితాలను మెరుగుపరచడానికి , వారి ఆదాయాన్ని పెంచడానికి మొత్తం 13 వేల 966 కోట్ల రూపాయలతో చేపట్టే ఏడు పథకాలకు కేంద్ర మంత్రివర్గం ఈరోజు ఆమోదం తెలిపింది. 2 వేల 817 కోట్ల రూపాయలతో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సమాచార , ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ రోజు న్యూఢిల్లీలో

విలేకరులతో మాట్లాడుతూ... వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తరహాలో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. 3 వేల 979 కోట్ల రూపాయలతో పోషకాహార భద్రత కోసం క్రాప్ సైన్స్ కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమం 2047 నాటికి వాతావరణాన్ని తట్టుకోగలిగేలా రైతులను సిద్ధం చేస్తుంది. ఆహార భద్రత అందిస్తుంది. 2 వేల 291 కోట్ల రూపాయలతో వ్యవసాయ విద్య , నిర్వహణ, సామాజిక శాస్త్రాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుత సవాళ్లకు వ్యవసాయ విద్యార్థులు , పరిశోధకులను సిద్ధం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాలను రూపొందించారు . 1,702 కోట్ల రూపాయల వ్యయంతో పశువుల ఆరోగ్యం , ఉత్పత్తి పథకాన్ని మంత్రివర్గం ఆమోదించింది. పశువులు, పాడి పరిశ్రమల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడమే దీని ముఖ్య ఉద్దేశ్యం . 860 కోట్ల రూపాయలతో పండ్లు, కూరగాయల అభివృద్ధి పథకాన్ని, 1,202 కోట్ల రూపాయలతో కృషి విజ్ఞాన కేంద్రాన్ని , 1,115 కోట్ల రూపాయలతో సహజ వనరుల నిర్వహణ పథకాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.

**NSD**

**PM-BJP EARLY**

బీజేపీ సీనియర్ నేత , ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షుడు జె పి నడ్డా ... భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు అనుగుణంగా పని చేసే పార్టీ బిజెపి అని అన్నారు. మోదీ దేశానికి ప్రధాన సేవకుడని , పార్టీ కార్యకర్తలందరికీ స్ఫూర్తి , ఆదర్శమని అన్నారు. పార్టీకి అవసరమైనప్పుడల్లా మోదీ కొంత సమయాన్ని వెచ్చించి పార్టీకి అండగా ఉం టారని అ న్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ... బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ మాత్రమే కాద ని, అత్యంత ప్రజాదరణ పొందిన పార్టీ అని అన్నారు. బిజెపి చేసినంత పారదర్శకత , నిజాయితీతో మరే ఇతర పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించలేదన్నారు. 2047 నాటికి వి కసిత్ భారత్ లక్ష్యాన్ని బీజేపీ ఒక్కటే సాధించగలదని అన్నారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

మాట్లాడుతూ.. తమ పార్టీ కార్యకర్తలు వాగ్దానాలను కార్యరూపం లోకి తీసుకొచ్చారని, అందుకే బీజేపీ అత్యంత విశ్వసనీయమైన రాజకీయ పార్టీగా నిలుస్తోందని అన్నారు.

**NSD**

**PREZ-MAHARASHTRA VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుంచి మూడు రోజుల పాటు మహారాష్ట్రలో పర్యటిస్తారు. రాష్ట్రపతికి కొల్హాపూర్ లో మహారాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్ స్వాగతం పలికారు. ముర్ము - కార్వీర్ లోని శ్రీ మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించి పూజలు జరిపారు. కొల్హాపూర్‌లోని వారణానగర్‌లో జరిగిన శ్రీ వారణా మహిళా కో-ఆపరేటివ్ గ్రూప్ స్వర్ణోత్సవ వేడుకలకు రాష్ట్రపతి హాజరయ్యారు. పూణేలో సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటి 21వ స్నాతకోత్సవంలో రేపు ప్రసంగిస్తారు. అలాగే ముంబైలో జరిగే మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతారు. పర్యటన చివరి రోజున , లాతూర్‌లోని ఉద్గీర్‌లో బుద్ధ విహార్‌ను ప్రారంభిస్తారు. 'షాసన్ అప్లయ దారి' - 'ముఖ్యమంత్రి మాఝీ లడ్కీ బహిన్ యోజన ' లబ్ధిదారులను కూడా కలుస్తారు.

**NSD**

**RAINS CM:**

తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ భారీ వర్షాల వల్ల లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, పెద్ద ఎత్తున ఆస్తులు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి స్వయంగా రాష్ట్రానికి వచ్చి తీవ్ర వరద నష్టాన్ని పరిశీలించాలని కోరారు. కాగా, ఈ ఉదయం హైదరాబాద్, జూబ్లీహిల్స్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాలు, వరదలపై సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్ తో పాటు భారీ వర్షాలు, వరదలు సంభవిస్తున్న జిల్లాల్లో తక్షణమే సహాయ రక్షణ

చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించకపోతే జిల్లా కలెక్టర్లు, అధికారులు సిబ్బందిని డిస్మిస్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి 24 గంటలు వరద పరిస్థితిని గమనించాలని అన్నారు. చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాలు, తదితర వరద ముంపు ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తు ప్రతి 3 గంటలకు వాతావరణ హెచ్చరికలు జారీ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల్లో మృతి చెందిన వారికి 5 లక్షల రూపాయల చొప్పున, పాడి పశువు నష్టపోయిన వారికి ఒక్కొక్క పశువుకు 50 వేల రూపాయల వరకు, గొర్రెలు, మేకలు నష్టానికి ఒక్కొక్క జీవికి 5 వేల రూపాయల వరకు నష్ట పరిహారాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పటి వరకు 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రాధమిక అంచనాలు తెలుపుతున్నాయి. రాష్ట్ర 8వ యువ పోలీస్ అధికారుల్లో మూడింట ఒక వంతు మందికి జాతీయి విపత్తు నిర్వహణ దళం తరహాలో శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు.

**PN**

**CM VISIT:**

వరద పరిస్థితిని అంచనా వేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఖమ్మం, సూర్యాపేరు జిల్లాల్లో పర్యటించారు. సూర్యాపేటలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి వరద పరిస్థితిని సమీక్షించారు. పంట నష్టం, ఆస్తి నష్టం వివరాలతో అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి తిలకించారు. అనంతరం జిల్లాలో పంటలు , ఆస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన వెంట ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నారు. దెబ్బతిన్న పాలేరు ఎడమ కాలువను సందర్శించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఇటీవలి భారీ వర్షాలు, వరదల ప్రభావాన్ని మరింత గా అంచనా వేయడానికి ముఖ్యమంత్రి రేపు వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈరోజు రాత్రి ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి బస చేస్తారు.

**PTC, KMM, SRYT**

**SCR:**

తెలంగాణలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు రైల్వే లైన్ కొన్ని చోట్ల కొట్టుకుపోవడంతో మహబూబాబాద్ జిల్లాలోని ఇంటికన్నె - కేసముద్రం స్టేషన్ల మధ్య ప్రధాన ట్రాక్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని దక్షిణ మధ్య రైల్వే ప్రారంభించింది. విజయవాడ-కాజీపేట మార్గంలో పలు రైళ్లు రద్దు అయ్యాయి.

**డెస్క్**

**NADDA:**

తెలంగాణలో తీవ్ర వరదలు , భారీ వర్షాల పరిస్థితిపై కేంద్ర మంత్రి , బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి , రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డితో ఈరోజు ఫోన్ లో నడ్డా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రాణనష్టం , పంట నష్టం, ఆస్తుల విధ్వంసంపై ఆందోళన వ్యక్తం చేశారు.

**DESK**

## MANDAVIYA – PARALYMPICS

పారాలింపిక్స్ లో పురుషుల డిస్కస్ త్రో ఎఫ్ 56 లో యోగేశ్ కతునియా రజతం సాధించారు. యోగేశ్‌కు పారాలింపిక్స్‌లో ఇది రెండో పతకం.

## NSD

## EVE - PARALYMPIC UPDATE (1718 hrs )

ప్రస్తుతం జరుగుతున్న పారిస్ పారాలింపిక్స్ 2024లో ఐదవ రోజు భారత్‌కు మరో బంగారు పతకం లభించింది. పురుషుల సింగిల్స్ ఎస్‌ఎల్ 3 క్లాస్ పతక పోరులో పారా షట్లర్ నితేష్ కుమార్ - బ్రిటన్‌కు చెందిన డేనియల్ బెథెల్‌ను 21-14, 18-21, 23-21 స్కోర్ తో ఓడించి

స్వర్ణ పతకం కై వసం చేసుకున్నాడు. దీంతో భారత్ కు ఇప్పటి వరకు 9 పతకాలు లభించాయి.

**NSD**

PKM EP-I 02.09.2024

**REV CABINET**

Cabinet today approved seven schemes to improve farmers' lives and increase their incomes at a total outlay of 13 thousand 966 crore rupees. The Union Cabinet has approved the Digital Agriculture Mission with total cost of 2817 crore rupees. Addressing media in New Delhi this afternoon, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said major decisions have been taken in the cabinet meeting for improving the lives of farmers and increasing their income. He said the Digital Agriculture Mission is being developed on lines of the structure of Digital Public Infrastructure for agriculture.

(S/B ASHWINI VAISHNAW)

Cabinet has approved Crop Science for Food and Nutritional Security with a total outlay of 3979 crore rupees. The initiative will prepare farmers for climate resilience and provide for food security by 2047. Government has also decided to strengthen agriculture education, management, and social science with a total outlay of 2291 crore rupees. This has been done with a view to prepare agriculture students and researchers for current challenges. Cabinet approved sustainable livestock health and production with outlay of 1702 crore rupees. The decision aims to increase farmers' income from livestock and dairy.

It approved sustainable development of Horticulture with total outlay of 860 crore rupees. The Union Cabinet has decided to strengthen the Krishi Vigyan Kendra with an outlay of 1202 crore rupees and natural resources management with a cost of 1115 crore rupees. Cabinet today also approved a 309 Kilometre long new line project providing the shortest rail connectivity between two major commercial hubs - Mumbai and Indore - at total cost of 18,036 crores. The project will be completed by 2028-29.

<><>Bhupendra/Ph/Suparna/1747 hrs

**PKM EP-I 02.09.2024**

**PM-BJP EARLY**

Senior BJP leader and Prime Minister Narendra Modi today launched BJP's membership drive at party headquarters in New Delhi. In his address, BJP National President Jagat Prakash Nadda said, BJP is the only party which works in accordance with the values imbibed in the Indian constitution. He said, Mr Modi being the Pradhan Sevak of the country and an inspiration and a role model for all party workers. He said, whenever the party needed him, Mr Modi made sure to take time out of his busy schedule and be there for the organisation.

Senior party leader and Union Home Minister Amit Shah said, BJP is not only the world's largest political party but also the most democratic party. He said, no other party conducts its membership drive with such transparency and honesty as the BJP. He said, BJP is the means to achieve the goal of Viksit Bharat by 2047. Senior party leader and Union Defence Minister Rajnath Singh said, our party workers must translate the promises into actions, this is why the BJP stands out as the most credible political party in the world.

**<><>ANUPAM/1802**

**GK::DIVYA DP-I 02.09.2024**

**PREZ-MAHARASHTRA VISIT**

President Droupadi Murmu reached Kolhapur in Maharashtra. Governor of Maharashtra C.P. Radhakrishnan received the President on her arrival in Kolhapur. President Murmu then visited Karvir Niwasini Shri Mahalakshmi temple and offered prayers and pooja. The President is on a three-day visit to Maharashtra starting today. Today she will attend the golden jubilee celebration of Shri Warana Women Co-operative Group at Kolhapur’s Warananagar at 3.30pm. Tomorrow, she will address the 21st convocation of Symbiosis International (Deemed University) at Pune. Along with that, she will also be present at the centenary year function of the Maharashtra Legislative Council in Mumbai. On the last day of her tour, she is scheduled to inaugurate the Buddha Vihar at Latur’s Udgir and will also meet the beneficiaries of the ‘Shasan Aplya Dari’ and ‘Mukhyamantri Majhi Ladki Bahin Yojna’.

**MADHAVI KULKARNI/PUNE/MAIL/1552 HRS.**

**PKM DP-I 02.09.2024**

**MANDAVIYA - PARALYMPICS**

Sports and Youth Affairs Minister, Dr Mansukh Mandaviya has congratulated discus thrower Yogesh Kathuniya for clinching silver medal today at the Paris Paralympics. Dr Mandaviya said in a social media post that the athlete displayed sheer grit and determination to win the medal in the Men's Discus Throw F56 event. He called for people to celebrate this incredible feat and cheer for the champion who has made India proud once again.

**<><>ADARSH/1738**

**PKM DP-II 02.09.2024**

**EVE - PARALYMPIC UPDATE (1718hrs )**

Day five of the ongoing Paris Paralympics 2024 fetched another gold medal for India. Para shuttler Nitesh Kumar bagged his first gold medal after beating Great Britain's Daniel Bethell 21-14, 18-21, 23-21 in the medal match of the men's singles SL3 class. In the process, he ticked India's medal tally along to nine. Earlier, Yogesh Kathuniya clinched silver in men's discus throw F56 final.

<><><>**PKG /NET/1718HRS**